# నేడు బీఆర్ఎస్ నిరసన



**నర్సంపేట,ప్రజా స్వేచ్ఛ**

కొడంగల్ నియోజకవర్గం లోని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై నిరసనగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నర్సంపేట నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించి, నిరసన వ్యక్తం చేయాలని పెద్ది పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలి

**-మండల సంస్థాగత ఎన్నికల అధికారి బన్న ప్రభాకర్**

**-జోరుగా భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ**



**ఐనవోలు,ప్రజా స్వేచ్ఛ**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని మండల సంస్థాగత ఎన్నికల అధికారి బన్న ప్రభాకర్ అన్నారు.సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు మండలం పంతిని గ్రామంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల సంస్థాగత ఎన్నికల అధికారి బన్న ప్రభాకర్,జిల్లా సంస్థగత ఎన్నికల అధికారి మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి పాల్గొని బూత్ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు.ముంజ బాబు,ఉడుత పూర్ణచందర్ లను బూత్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బన్న ప్రభాకర్ మాట్లాడుతూ , బూత్ లను పటిష్ఠపరిచి కార్యకర్తలను ఉత్సాహపరుస్తు.. ప్రజల సమస్యలపై పోరాడుతూ.. నిత్యం ప్రజల్లో ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ కన్వీనర్ శ్రీరామ్ భూపాల్, వర్ధన్నపేట నియోజకవర్గ సభ్యత్వ ప్రముఖ జడ సతీష్,జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి,పాల్గొన్నారు.పంతిని ఎన్నికల అధికారి మెరుగు అనిల్ కుమార్,సట్ల సోమన్న,శక్తి కేంద్రం ఇంచార్జ్ మోడం మహేందర్,బాల్య మహేష్,కళ్ళేపు విజయ్,పొన్న కుమార్,రంజిత్,దొంతి సునీల్,బూస సురేష్,ఉడుతల శివ,శానరాజు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత.




**నల్లబెల్లి, ప్రజా స్వేచ్ఛ**

నల్లబెల్లి పోయిన సెల్ ఫోన్ వెతికి పట్టుకున్న పోలీసులు సోమవారం బాధితురాలికి అప్పగించారు నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా ఏటూరు నాగారం గ్రామానికి చెందిన బట్ట ప్రత్యూష నల్లబెల్లి మండలం రెలకుంటలో సెల్ ఫోన్ పోయిందని గత నవంబర్ 22 న నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే సెల్ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితురాలి పేరు చిరునామా గుర్తింపు పత్రం ఓటీపీ కోసం ఫోన్ నంబర్ను ఫిర్యాదులో పొందుపర్చాలని సూచించారు. ఆయా వివరాలతో ఫోర్టల్లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి, ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు ఐఎంఈఐ ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ నంబర్ సహాయంతో సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని బాధితుడికి తిరిగి అప్పగించినట్లు తెలిపారు

# రైతులకు త్వరలో ఆధార్ తరహా 'విశిష్ట గుర్తింపు సంఖ్య'తో ప్రత్యేక కార్డులు

**-ప్రభుత్వ పథకాలు మరింత రైతులకు దక్కేలా కేంద్రం కసరత్తు**

**హైదరాబాద్:ప్రజా స్వేచ్ఛ**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు సంబంధిత సంక్షేమ పథకాలు ఆశించిన స్థాయిలో రైతులకు అందేందుకు వీలుగా ఆధార్ తరహా ప్రత్యేక కార్డులు జారీ చేయాలని కేంద్రం భావిస్తోంది. ఆధార్ కార్డు తరహాలోనే 'విశిష్ట గుర్తింపు సంఖ్య'తో ప్రత్యేక కార్డులు జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ కేంద్రం కసరత్తు చేస్తోంది. రైతు సంక్షేమ, ప్రభుత్వ పథకాల సత్వర అమలుకు వీలుగా ఈ ప్రత్యేక కార్డుల జారీని వచ్చే రెండు నెలల్లో అమల్లోకి తేవాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలకు ఇప్పటికే కేంద్రం సమాచారం ఇచ్చింది.అన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నమోదు వ్యవస్థ (రిజిస్ట్రీ) నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కార్డుల నమోదు ప్రక్రియను అతి త్వరలోనే చేపట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలు 'విశిష్ట గుర్తింపు సంఖ్య'తో ప్రత్యేక కార్డులు జారీ చేసేందుకు కేంద్రంతో ఒప్పందం చేసుకున్నాయి. వాటిలో తెలంగాణ రాష్ట్రం కూడా ఉంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది.దేశంలోని రైతులందరికీ ఈ కార్డులు అందజేయడం ద్వారా రైతుల సమగ్ర సమాచారాన్ని తమ వద్ద ఉంచుకుని తదనుగుణంగా కేంద్రం రైతులకు అవసరమైన పథకాలు అందించేందుకు సులభంగా ఉంటుందని భావిస్తోంది. దేశంలో, రాష్ట్రాల్లో రైతులకు సంబంధించిన పలు పథకాలు వారికి సరిగా అందడం లేదని కేంద్రం పరిశీలనలో తేలింది. రైతులకు ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు, రుణాలు, ఇతర ప్రయోజనాల గురించి కొంత మేరకు సమాచారం తెలియకపోవడం వల్ల ఎక్కువ మంది వినియోగించుకోవడం లేదని చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాలు రైతులకు సంబంధించిన సమస్త సమాచారాన్ని ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే నేరుగా వారికే ఆ సమాచారం అందుతుందని కేంద్రం భావిస్తోంది.

**విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులతో వ్యవసాయ పథకాలకు అనుసంధానం**

అన్నదాతలకు పథకాలు సక్రమంగా అందేందుకు ఆధార్ తరహాలో విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కార్డులను జారీ చేయాలని నిర్ణయించడం పట్ల ఇటు రైతుల్లో కూడా హర్షం వ్యక్తమవుతోంది.ప్రభుత్వ నిర్ణయాన్ని ఎక్కువ మంది స్వాగతిస్తున్నారు. ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డులను జారీ చేసిన తర్వాత వాటిని వ్యవసాయ పథకాలకు అనుసంధానం చేయాలని కేంద్రం నిర్ణయించింది. పంటలను రైతులు కనీస మద్దతు ధరకు అమ్ముకోవడానికి,ఇతర పథకాల అమలుకు వీలుగా ఈ కార్డు ఉపయోగపడాలని కేంద్రం యోచిస్తోంది.వ్యవసాయ రంగం డిజిటలీకరణ కోసం 2024-.25 బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం రూ.2,817 కోట్ల నిధులు కేటాయించింది.ఈ నిధుల ద్వారా రైతుల విశిష్ట గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన సమస్త సమాచారం సేకరించి డిజిటలీకరణ చేయాలని భావిస్తోంది.ప్రస్తుతం దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న భూములు,పంటల వివరాలు మాత్రమే కేంద్రానికి అందుతున్నాయి.రైతుల వారీగా పంటలు, పశుసంపద ఇతరత్రా సమాచారం అందడంలేదని కేంద్రం గుర్తించింది.ఈ కార్డుల జారీ ద్వారా రైతుల పంటలు, వారి వద్ద ఉన్న పశు సంపద తదితర సమస్త సమాచారం కేంద్రానికి చేరుతుంది. ఆ వివరాల సేకరణతో ప్రభుత్వ పథకాలను రైతులకు చేరువ చేయనున్నారు.

**పీఎంయూల ఏర్పాటుకు కమిటీ**

ఇదిలావుండగా కేంద్ర ఆదేశాల మేరకు కార్డుల జారీ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రాజెక్టు నిర్వహణ యూనిట్లు (పిఎంయూ)ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది.ఇందుకు గాను ఒక కమిటీని కూడా నియమించింది. కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం పీఎంయూ ఏర్పాటుకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. పీఎంయూ అధిపతిగా వ్యవసాయ సంచాలకుడు బి.గోపి,సభ్యులుగా సిసిఎల్ఏ కార్యదర్శి మంద మరకందు, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా,గిరిజన సంక్షేమ శాఖ అదనపు సెక్రటరీ వి.సర్వేశ్వర్‌రెడ్డి, ఐటీ శాఖ సీనియర్ సెక్రటరీ రాధాకృష్ణలను నియమించారు.ఈ యూనిట్ల ద్వారా కార్డుల రిజిస్ట్రేషన్ తదితర పనులన్నీ పూర్తి చేయడమే కాకుండా రైతుల పంటలు,దిగుబడి,పశు సంపద,ఆదాయ, వ్యయ వివరాలు తదితర అంశాలన్నీ రికార్డు కానున్నాయి.ఈ డేటా ఆధారంగా ప్రభుత్వ పథకాలు రైతులకు చేరువ చేసేందుకు ప్రభుత్వం భావిస్తోంది.అన్ని శాఖల సమన్వయంతో ప్రాజెక్టు నిర్వహణ యూనిట్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా రైతుల్లో అవగాన, చైతన్యం కలిగించడం ప్రధాన బాధ్యతగా సంబంధిత వ్యవసాయ అధికారులు వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు.రాష్ట్రాల్లో రైతుల నమోదు (రిజిస్ట్రీ) గురించి అవగాహన కల్పించాలని కేంద్రం సూచించింది.కొత్తగా ఏర్పాటైన పీఎంయూ అన్నదాతల నుంచి సమాచారం ఎలా సేకరించాలనే అంశంపై విధివిధానాలు రూపొందిస్తుంది.ఆ మేరకు అధికారులు కార్యాచరణను అమలు చేసేందుకు సిద్ధమవుతారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# ధరణి ఇక భూమాత!

**-పోర్టల్ పేరు మార్పునకు ప్రభుత్వం నిర్ణయం**

**-రెవెన్యూశాఖ ప్రతిపాదనకు సీఎం ఆమోదం..!**

**ప్రజా స్వేచ్ఛ....**సాగు భూముల రిజిస్ట్రేషన్లు-మ్యుటేషన్ల సేవల పోర్టల్ ధరణి పేరును భూమాతగా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆదివారం హైదరాబాద్‌లో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఆర్వోఆర్-2024, ధరణి అంశాలపై జరిగిన సమీక్షలో పేరు మార్పు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోద ముద్ర వేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ముందు నుంచే ధరణిపై విమర్శలు, అవినీతి ఆరోపణలు చేస్తూ వస్తోంది. అధికారంలోకి రాగానే పోర్టల్ రద్దు, పేరు మార్పుపై సీఎం సహా మంత్రులు పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. 'భూమాత' పేరుపైనా పలు సమావేశాల్లో స్పష్టత ఇచ్చారు. గత శాసనసభ సమావేశాల్లో ఆర్వోఆర్-2024 ముసాయిదా చట్టంపై ప్రకటన చేశారు. అయితే ధరణి పేరు మార్పును అధికారికంగా మాత్రం ప్రకటించలేదు

**2020 అక్టోబరు 29 నుంచి..**

తెలంగాణ ఆవిర్భావం అనంతరం 2017 సెప్టెంబరు వరకు భూ దస్త్రాల నిర్వహణ అంతా మా భూమి(వెబ్ ల్యాండ్) పోర్టల్లో జరిగేది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, మ్యుటేషన్లు మాత్రం తహసీల్దారు కార్యాలయాల్లో పూర్తయ్యేది.అప్పటి భారాస ప్రభుత్వం 2017-18 మధ్య భూ దస్త్రాల ప్రక్షాళన(ఎల్ఆర్‌యూపీ) నిర్వహించింది.రైతుబంధు పంపిణీ కోసం.. రైతుల వద్ద ఉన్న భూ దస్త్రాలను రెవెన్యూశాఖకు చెందిన మాతృ దస్త్రాలతో పోల్చి ఆ సమాచారాన్ని భూ నిర్వహణ విధానం(టీఎస్ఎల్ఆర్ఎంఎస్)లో నమోదు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

చేశారు.అక్కడి నుంచి ధరణిలో అప్‌లోడ్ చేశారు. 2020 అక్టోబరు 29న ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చింది.ఇందులో మొత్తం 33 రకాల సాఫ్ట్‌వేర్ మాడ్యూళ్లను ఏర్పాటు చేశారు. భూ సమస్యలున్న వారు పూర్తిగా ఈ మాడ్యూళ్ల ద్వారానే దరఖాస్తు చేసుకునే విధానాన్ని అమలు చేయగా.. రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏ మాడ్యూల్ ఏ సమస్యకు అనే విషయంపై అవగాహన లేక పదేపదే ఖర్చు పెట్టుకొని దరఖాస్తు చేస్తున్నారు.అయినా పరిష్కారాలు లభించక మీసేవ కేంద్రాల చుట్టూ తిరిగి విసిగిపోతున్నారు.దీంతో ధరణిని రద్దు చేసి,మాడ్యూళ్ల సంఖ్యను 14లోపు కుదించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ పేరును భూమాతగా మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

